



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
జూలై 26, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# ఓబీసీల కోసం ప్రత్యేక ప్రణాళిక

**ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే**

**సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం**

**బీసీనని చెప్పుకునే మోదీ 11 ఏళ్లలో బీసీలకు చేసిందేమీ లేదు**

**ఓబీసీల కోసం ఇక రెట్టింపు వేగంతో పని చేయబోతున్నా: రాహుల్**

**తెలంగాణలో చేసిన కులగణన ఓ రాజకీయ భూకంపమని వ్యాఖ్య**

**ఏఐసీసీ ఓబీసీ విభాగం 'భాగీదారీ న్యాయ సమ్మేళనం'లో నేతలు**




న్యూఢిల్లీ: ఓబీసీల అభ్యున్నతి, సంక్షేమం కోసం కొత్త పథకాలు తీసుకురావాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. వెనుకబడిన వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందజేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు. ఓబీసీలను అభ్యున్నతి వైపు ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై పార్టీ ఆధ్వర్యంలో ఒక నక్షా (ప్రణాళిక) సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. విభజించి పాలించడమే మోదీ ప్రభుత్వ విధానమని దుయ్యబట్టారు. తాను బీసీనని చెప్పుకుంటున్న ప్రధాని మోదీ గడచిన 11 ఏళ్లలో ఓబీసీల కోసం చేసిందేమీ లేదని విమర్శించారు. శుక్రవారం ఢిల్లీలోని తాల్కటోరా స్టేడియంలో ఏఐసీసీ ఓబీసీ విభాగం నిర్వహించిన 'భాగీదారీ న్యాయ సమ్మేళనం'లో ఆయన మాట్లాడారు.

**ఆర్ఎస్ఎస్, బీజేపీ విషం లాంటివి..**

'తెలంగాణలో ప్రతి సామాజిక వర్గానికి సంబంధించి ఒక నివేదిక తయారు చేశారు. కర్ణాటకలో కూడా చేస్తున్నారు. దాని ఆధారంగా వారికి పథకాలు రూపొందిచాలని ముఖ్యమంత్రులకు సూచించాం. సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరాం. తెలంగాణ, కర్ణాటక సర్వేల్లో అగ్రకులాలకు చెందినవారు

(మిగతా 2వ పేజీలో)



# హెచ్‌సీయూ భూముల్లో సీఎంకు కమీషన్లు

**క్విడ్ ప్రో కో కింద బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు 1,600 కోట్ల కాంట్రాక్టు**

**బీజేపీ ఎంపికి కమీషన్లు ఇస్తుంటే రాహుల్ మౌనం ఎందుకు?**

**రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ నడుమ రాజకీయ అక్రమ సంబంధం**

**సోనియా ఉత్తరాన్ని అర్థం చేసుకోలేని రేవంత్‌పై జాలి వేస్తోంది**

**బీఆర్ఎస్వీలో రాష్ట్రయ విద్యార్థి సేన పరిషత్ విలీన కార్యక్రమంలో కేటీఆర్**

హైదరాబాద్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకం, తాకట్టు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏపీకి చెందిన బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కమీషన్లు ఇప్పించాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ఆరోపించారు. అందుకు ప్రతిఫలంగా (క్విడ్ ప్రో కో) కింద రూ. 1,600 కోట్ల విలువ చేసే ఫోర్త్ సిటీ రోడ్డు కాంట్రాక్టును ఆయనకు సీఎం అప్పగించారన్నారు. బీజేపీ ఎంపీకి కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి రూ. వందల కోట్ల విలువ చేసే కాంట్రాక్టులు ఇస్తుంటే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. బీజేపీ నేతలతో కాంగ్రెస్ సీఎం కుమ్మక్కు అవుతున్న సంగతి రాహుల్‌కు కనిపించడం లేదా అని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగంలో తెలంగాణ ర్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ కేటీఆర్ సమక్షంలో విలీనమైంది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ నడుమ రాజకీయ అక్రమ సంబంధం కొనసాగుతోందని మండిపడ్డారు. 'సోనియాగాంధీ రాసిన ఉత్తరంలో ఏముందో చదవడం రాక మురిసిపోతున్న రేవంత్‌రెడ్డిని చూస్తే

(మిగతా 2వ పేజీలో)



# సీఎం రేవంత్‌కు గోబెల్స్ లేదా భాస్కర్ అవార్డు ఇవ్వాలి

**ముందు బీసీ నేతలు మహేశ్‌కుమార్ లేదా పొన్నంప్రభాకర్‌కు సీఎం పదవి ఇవ్వాలి**

**డిప్యూటీ సీఎంపై సివిల్, క్రిమినల్ చర్యలకు ముందుకెళతా**

**కేంద్రంపై నెపం నెట్టకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి**

**మీడియాతో ఇష్టాగోష్టిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు**

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నోబెల్స్ స్థానంలో గోబెల్స్..ఆస్కార్‌కు బదులు భాస్కర్ అవార్డుకు సిఫార్సు చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుదల, ఇతర అంశాలపై ఇష్టం వచ్చినట్టు అబద్ధాలు చెబుతున్నారని..ప్రధాని మోదీని కన్వర్టెడ్ బీసీ అంటూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలంటున్న రేవంత్‌రెడ్డి..ముందు తన సీఎం పదవిలో బీసీ నేతలైన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ లేదా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కూర్చోబెట్టాలని కోరుతున్నామని చెప్పారు. బీజేపీకి బీసీల మద్దతుగా మెండుగా ఉండటంతో దానిని దూరం చేయాలనే దురుద్దేశంతోనే రేవంత్‌రెడ్డి అనేక రకాలుగా పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తన ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై సివిల్, క్రిమినల్ చర్యలకు కోర్టులను ఆశ్రయిస్తానని తెలిపారు. కాళేశ్వరం అవినీతిలో ఒక అధికారి దగ్గరే రూ.150 కోట్లు దొరికాయని, అయితే ఇందులో రాజకీయ నేతలను మాత్రం టచ్ చేయలేదని చెప్పారు. ఇక వారి దగ్గర ఎంత పెద్ద మొత్తం ఉందో అన్నారు. గురువారం బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా అనేక అంశాలపై మాట్లాడారు.



# మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణకు రూ.205 కోట్లు

# హీరోయిన్ల ఫోన్లను హ్యాక్ చేయిస్తున్న సిఎం రేవంత్: ఎంఎల్ఎ పాడి కౌశిక్‌రెడ్డి





# ఎసిబి వలలో డిప్యూటీ కమిషనర్

# ముస్లింల కోసమే బిసి రిజర్వేషన్లు



# ఓబీసీల కోసం ప్రత్యేక ప్రణాళిక

5, 10 శాతం ఉన్నారని తెలుస్తోంది. వీళ్లే ప్రభుత్వాల ఏర్పాటులో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎందుకంటే వీళ్ల దగ్గర విద్య, మానసిక బలం ఉంది. ఆర్ఎస్ఎస్, బీజేపీ విషం లాంటివి. ఆ విషాన్ని ఒక్కసారి రుచి చూద్దామనుకుంటే చనిపోతారు. ఓబీసీ కులగణన చేయాలని మొట్ట మొదటిసారిగా రాహుల్‌గాంధీ చెప్పారు. గతంలో ఎవరూ చెప్పలేదు. అలాంటి రాహుల్‌గాంధీకి మద్దతిస్తారా? లేక దేశాన్ని ముక్కలు చేసేవారికా? ఆలోచించుకోవాలి..'అని ఖర్గే అన్నారు.



### మోదీ అబద్ధాలకు సర్దార్

'బీసీ అయిన నన్ను కాంగ్రెస్ వాళ్లు వేధిస్తున్నారని ప్రధాని మోదీ పదే పదే అంటున్నారు. మేము కాదు.. మోదీయే అందరినీ వేధిస్తున్నారు. అందరినీ మట్టిలో కలిపేసి ఆయన ఒక్కడే సజీవంగా ఉండాలనుకుంటున్నారు. మోదీజీ ఎప్పుడూ అబద్ధాలే చెబుతారు. ఆయన అబద్ధాలకు సర్దార్. పార్లమెంటులో కూడా అసత్యాలు చెబుతారు. అబద్ధాలు చెప్పే ప్రధాని దేశం, సమాజానికి మంచి చేయలేరు..'అని ఖర్గే ధ్వజమెత్తారు.

### ఓబీసీ వర్గాలను రక్షించుకోవడంలో వెనుకబడ్డా: రాహుల్‌గాంధీ

ఓబీసీ వర్గాన్ని రక్షించే విషయంలో నేను వెనుకబడ్డా. మీ సమస్యలను ఆ సమయంలో నేను లోతుగా అవగాహన చేసుకోలేదు. 10, 15 ఏళ్ల ముందు దళితులు, ఆదివాసీల సమస్యలను అర్థం చేసుకోగలిగా. కానీ ఓబీసీల సమస్యలను లోతుగా అర్థం చేసుకోలేకపోయా. ఇది కాంగ్రెస్ పార్టీ తప్పు కాదు.. కచ్చితంగా నా తప్పే. ఆ సమయంలోనే కులగణన చేయించి ఉంటే..ఇప్పుడు నేను చేయించాలనుకున్నట్లుగా ఉండేది కాదు. ఓబీసీల కోసం ముందుగా నేను చేయలేకపోయిన పనిని ఇప్పుడు రెట్టింపు వేగంతో చేయబోతున్నా..'అని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తెలిపారు.

### తెలంగాణ సర్కారు వద్ద ఉన్న డేటాకు తిరుగులేదు..

'తెలంగాణలో చేసిన కులగణన ఒక రాజకీయ భూకంపం. అది దేశ రాజకీయాలను కుదిపేసింది. దాని తర్వాత పరిణామాలు ఇంకా మీరు చూడలేదు. గతంలో ఒకసారి సునామీ వచ్చింది. రెండు మూడు గంటల తర్వాత దాని ప్రభావం కనిపించింది. అదే తెలంగాణలోనూ జరిగింది. తెలంగాణ ప్రభుత్వం చేతుల్లో ఉన్న డేటాకు దేశంలో ఎక్కడా ఎదురులేదు. ఆ డేటా ఆధారంగా తెలంగాణలోని మొత్తం కార్పొరేట్ సంస్థల్లో ఎంతమంది ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు ఉన్నారనేది ఒక్క నిమిషంలోనే చెప్పవచ్చు. అయితే తెలంగాణలో కార్పొరేట్లలో ఎంతమంది ఓబీసీ యజమానులు, దళిత యజమానులు ఉన్నారు? అక్కడ లక్షలు, కోట్ల రూపాయల ప్యాకేజీలు లభిస్తాయి. కానీ ఓబీసీలకు ఎంత ప్యాకేజీ లభిస్తోందని అడిగితే..నేను జీరో అంటాను. అక్కడ దళితులు, ఓబీసీలు, ఆదివాసీల్లో ఎవ్వరికీ ఇలాంటి ప్యాకేజీలు దక్కడం లేదు. దేశంలో దళితులు, ఆదివాసీలు, ఓబీసీలే కూలీ పనిచేస్తారు..'అని రాహుల్ పేర్కొన్నారు.

### ఉత్పాదక శక్తికి గౌరవం దక్కాలి

'ఏ దేశాన్ని అయినా నడిపించేది ఉత్పదక శక్తే. అలాంటి శక్తికి దేశం ఏం ఇస్తోంది? రోడ్లు, భవనాలు, కాలేజీలు, ఆసుపత్రులు, ఆలయాలు నిర్మించేది మీరే. ఈ పని కోసం దేశం మీకు ఏం ఇస్తోంది? నేను ఏదైనా అనుకుంటే అది సాధించే వరకు ఊరుకోను. కులగణన ఒక్కటే కాదు.. ఉత్పాదక శక్తికి దేశంలో గౌరవం దక్కాలన్నదే నా లక్ష్యం. దేశ ఉత్పాదక శక్తి చరిత్రను ఆర్ఎస్ఎస్, బీజేపీలు కలిసి చెరిపేసే ప్రయత్నం చేశాయి. పాఠ్య పుస్తకాల్లో ఓబీసీల చరిత్ర ఎక్కడుంది? దేశంలో 55, 60 శాతం ఉన్న ఓబీసీల చరిత్రను కావాలనే చెరిపేశారు. ఎప్పుడైతే మీరు మీ చరిత్ర తెలుసుకుంటారో ఆ రోజు ఆర్ఎస్ఎస్ మీ శత్రువు అని తెలుసుకుంటారు. మా ప్రభుత్వాలు ఉన్నచోట ముందుగా కులగణన ఎక్స్‌రే, ఎంఆర్ఐ చేస్తాం. ఓబీసీలు ఎంతమంది ఉన్నారు? ఎక్కడున్నారు? భాగస్వామ్యం ఎంత? అనేది తేలుతుంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ స్థాయిలో కుల గణన, 50 శాతం అడ్డుగోడలు పడగొడతాం..'అని కాంగ్రెస్ అగ్రనేత చెప్పారు.

### ఇంగ్లిష్‌తో డబుల్ బ్యారెల్ ప్రోగ్రెస్

'చదువు ఉన్నవారు వేగంగా అభివృద్ధి చెందుతారని తెలంగాణ సర్వేలో తెలిసింది. విద్యతో పాటు మీ దగ్గర ఇంగ్లిష్ ఉంటే డబుల్ బ్యారెల్ ప్రోగ్రెస్ ఉంటుందని తేలింది. ఇంగ్లిష్‌ను దేశం నుంచి తొలగించేస్తామని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రాంతీయ భాషలు ఎంతో అవసరం. కానీ దాంతో పాటు ఇంగ్లిష్ కూడా అవసరం. అందుకే మా మూడో నినాదం ప్రైవేట్ విద్యా విధానంలో దళితులకు, ఆదివాసీ, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించడమే..'అని రాహుల్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, సురేష్ షెట్కార్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, కర్ణాటక సీఎం సిద్ధ రామయ్య, రాజస్తాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ భగేల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌కు గోబెల్స్ లేదా భాస్కర్ అవార్డు ఇవ్వాలి

**ముందు బీసీ నేతలు మహేశ్‌కుమార్ లేదా పొన్నంప్రభాకర్‌కు సీఎం పదవి ఇవ్వాలి**

**డిప్యూటీ సీఎంపై సివిల్, క్రిమినల్ చర్యలకు ముందుకెళతా**

**కేంద్రంపై నెపం నెట్టకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి**

**మీడియాతో ఇష్టాగోష్టిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు**



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నోబెల్స్ స్థానంలో గోబెల్స్..ఆస్కార్‌కు బదులు భాస్కర్ అవార్డుకు సిఫార్సు చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుదల, ఇతర అంశాలపై ఇష్టం వచ్చినట్టు అబద్ధాలు చెబుతున్నారని..ప్రధాని మోదీని కన్వర్టెడ్ బీసీ అంటూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలంటున్న రేవంత్‌రెడ్డి..ముందు తన సీఎం పదవిలో బీసీ నేతలైన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ లేదా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కూర్చోబెట్టాలని కోరుతున్నామని చెప్పారు. బీజేపీకి బీసీల మద్దతుగా మెండుగా ఉండటంతో దానిని దూరం చేయాలనే దురుద్దేశంతోనే రేవంత్‌రెడ్డి అనేక రకాలుగా పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తన ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై సివిల్, క్రిమినల్ చర్యలకు కోర్టులను ఆశ్రయిస్తానని తెలిపారు. కాళేశ్వరం అవినీతిలో ఒక అధికారి దగ్గరే రూ.150 కోట్లు దొరికాయని, అయితే ఇందులో రాజకీయ నేతలను మాత్రం టచ్ చేయలేదని చెప్పారు. ఇక వారి దగ్గర ఎంత పెద్ద మొత్తం ఉందో అన్నారు. గురువారం బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా అనేక అంశాలపై మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ సొంతంగా అధికారంలోకి రావాలని కోరుకుంటున్నదని, అందుకు తగ్గట్టుగానే ప్రజల ఆదరణ పెరుగుతున్నందున వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీచేస్తామని రాంచందర్‌రావు వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయబోవడం లేదని స్పష్టం చేశారు. కేంద్రంపై నెపాన్ని పెట్టి తప్పించుకోకుండా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేలా ఒత్తిడి తెస్తామన్నారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ నుంచి బీసీలకు 42 శాతం టికెట్లు కేటాయించనున్నట్టు ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో నిలిచేందుకు పార్టీలో తీవ్రపోటీ నెలకొందన్నారు. రాష్ట్ర పార్టీలోనూ సంస్థాగత పదవుల కోసం పోటీ ఉందని, అయితే కమిటీలో 20 మందికే అవకాశం ఉంటుందని, మొత్తం పదవుల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు. హైడ్రా అనేది అట్టర్ ఫ్లాప్ కార్యక్రమమని, పేదల ఇళ్లు కూల్చినట్టే ఈ ప్రభుత్వం కూడా అలాగే కూలిపోతుందన్నారు. తాను కూడా బీసీనన్న (బ్రాహ్మిణ్ కమ్యూనిటీ) వ్యాఖ్యతో రామచందర్‌రావు మీడియా ప్రతినిధుల్లో నవ్వులు పూయించారు.

# ముస్లింల కోసమే బిసి రిజర్వేషన్లు

హైదరాబాద్ : బి సి రిజర్వేషన్ల పేరిట ముస్లింలకు పది శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేసిందని బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర బొగ్గు గ నుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతరులకు నీతులు చెప్పే ముందు తన పదవికి రాజీనామా చేసి బిసిని ముఖ్యమంత్రి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐసిసి ఒబిసి సెల్ ఢిల్లీలో నిర్వహించిన ఒబిసిల సమావేశంపై కేంద్ర మంత్రి కిషన రెడ్డి తీవ్రంగా ప్రతిస్పందించారు. శుక్రవారం కిషన్ రెడ్డి ఢిల్లీలో తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ 42 శాతం రిజరేషన్లు బిసిలకు కల్పిస్తామని చెబుతున్నప్పటికీ అందు లో పది శాతం ముస్లింలకు కల్పిస్తే, మిగిలేది 32 శాతమేనని అన్నారు. గతంలో బిసిలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లు 32 శాతానికి తగ్గుతాయని ఆయన తెలిపారు. ఏదో బిసిలను ఉద్ధరించినట్లు ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భుజాలు చరుచుకుంటున్నారని ఆయన విమర్శించారు. బిసి రిజర్వేషన్ల పేరిట ముస్లింలకు లబ్ది చేకూర్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. బిసిలను మోసం చేసేలా మీరు తూతూ మంత్రపు సర్వేలు చేయడం తమ వల్ల కాదని, తాము నిజాయితీగా జనగణనతో పాటు కులగణన సర్వే చేయనున్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా కుల గణనను రాజ్యాంగబద్ధం చేసి, భవిష్యత్తులో బిసిలకు న్యాయం చేస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భరోసా ఇచ్చారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఒక్క బిసిని కూడా ముఖ్యమంత్రి చేయలేదని ఆయన దుయ్యబట్టారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క బిసిని కూడా ప్రధానిని చేసిన పాపాన పోలేదన్నారు. కేంద్ర మంత్రివర్గంలో అనేక మంది బిసి ఎంపీలకు స్థానం కల్పించడం జరిగిందని, బిసి కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించింది బిజెపినే అని ఆయన ఉదహరించారు. అత్యధిక మంది బిసి, ఎస్‌సి, ఎస్‌టి ఎంపీలను గెలిపించుకున్నామని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కన్వర్టెడ్ బిసి అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హేళన చేయడం భావ్యం కాదన్నారు. మిడిమిడి జ్ఞానంతో ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. 1972లో లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగిందని, అటువంటప్పుడు వారు కూడా కన్వర్టెడ్ ఎస్టీలు అవుతారా? అని ఆయన ముఖ్యమంత్రిని ప్రశ్నించారు.

# ఎసిబి వలలో డిప్యూటీ కమిషనర్

రాజేంద్రనగర్ : ఫుడ్ కోర్టు యజమానిని నిబంధనల పేరుతో బెదిరింపుల కు గురి చేసి డబ్బు డిమాండ్ చేసిన ఓ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ అవినీతి నిరోధక శాఖకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కాడు. రెండు లక్ష లు నగదు లంచంగా తీసుకున్న ఆ డిప్యూటీ కమిషనర్ ఏసీబీ అధికారుల ముందు ఏమా త్రం బెదరని విధంగా వ్యవహరించడం ఆశ్చర్యపరిచింది.రాజేంద్రనగర్‌లో జరిగిన ఈ సం ఘటన వివరాలు ఏసీబీ సిటీ రేంజ్ డిసిపి శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా పని చేస్తున్న కె. రవి కుమార్ సర్కిల్ పరిధిలోని ఓ ఫుడ్ కోర్టు తనిఖీ చేసి నిబంధనలు పాటించడంలేదని హెచ్చరించాడు.అంతటితో ఆగని ఆయన ఫుడ్ కోర్టు సీజ్ చేస్తానని, లేదంటే రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దాంతో సదరు ఫుడ్ కోర్టు యాజమాని అవినీతినిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు చెప్పిన విధంగా డిప్యూటీ కమిషనర్ డిమాండ్ చేసిన మొత్తంలో శుక్రవారం రూ. 2 లక్షలు ఇస్తానని నమ్మకంగా చెప్పాడు. దాంతో ఫుడ్ కోర్టు యజమాని తన బెదింరిపులకు దిగి వచ్చాడని భావించిన డిప్యూటీ కమిషనర్ సరే రమ్మన్నాడు. సర్కిల్ కార్యాలయంలో బాధితుడు రెండు లక్షల నగదును డిప్యూటీ కమిషనర్‌కు ఇచ్చాడు. అంతే ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. అప్పటికే ఆ మొత్తాన్ని ట్రీ పాట్‌లో వేసి డ్రైవర్‌కు ఇచ్చి వాహనంలో పెట్టమని పంపాడు డిప్యూటీ కమీషనర్. డ్రైవర్ ట్రీ పాట్ ఉన్న బ్యాగును వాహనంలో పెట్టాడు. ఏసీబీ అధికారులు ఇదంతా రికార్డు చేస్తున్న విషయాన్ని ఆ అవినీతి డిప్యూటీ కమిషనర్ గ్రహించలేకపోయాడు. ఏబీసీ అధికారులు తమకు అందిన ఫిర్యాదు మేరకు రైడ్ చేస్తున్నామని చెప్పగా, నేను అలాంటి వాడిని కాదు%౫% తనిఖీ చేసుకోండి అంటూ ఎంతో తాపీగా వారికి సమాధానం ఇచ్చాడు. అప్పటికే డ్రైవర్ బ్యాగు తీసుకువెళ్లి వాహనంలో పెట్టడాన్ని క్షుణంగా గ్రహిస్తున్న ఏసీబీ అధికారులు వాహనం వద్దకు వెళ్లగా డ్రైవర్ డోర్ తీయకుండా కొంత సేపు ఇబ్బంది పెట్టాడు. డోర్ తీయక పోతే గ్లాస్ పగుల గొడుతామని హెచ్చరించడంతో అతను వాహన డోర్ తీశాడు. వెంటనే బ్యాగుతోపాటు ట్రీ పాట్‌ను పరిశీలించిన అధికారులకు అందులో రూ.500 రూపాయల నోట్లతో కూడిన నాలుగు కట్టలు కనిపించాయి. ఆ నగదు పై డిప్యూటీ కమీషనర్ వేలిముద్రలు నిర్ధారించిన ఏసీబీ అధికారులు కెమికల్ పరీక్షలు నిర్వహించిపూర్తి నిర్ధారణకు వచ్చారు. అప్పుడు చేసిన నేరం ఒప్పుకోక తప్పలేదు డిప్యూటీ కమీషన్ రవి కుమార్‌కు. ఈ మేరకు అవినీతి రోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు. అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఏసీబీకి పట్టుబడిన డిప్యూటీ కమిషనర్ రవికుమార్ నివాసంతో పాటు అతని బంధువుల ఇళ్లలో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఆ వివరాలు ఇంకా తెలియరాలేదు. కాగా, ఎందుకు లంచం తీసుకున్నావని ప్రశ్నించిన ఏసీబీ అధికారులు విస్తుపోయే విధంగా పై అధికారులతో పాటు మీడియా ప్రతినిధులకు ఇందులో వాటా ఇవ్వాలని బదులిచ్చినట్లు చెప్పడం కొస మెరుపు.



## హెచ్‌సీయూ భూముల్లో
# సీఎంకు కమీషన్లు

జాలేస్తోంది. సీఎం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాలేనని సోనియా గాంధీ చెప్పిన మాటను అర్థం చేసుకోలేక తనను ప్రశంసించిందని మురిసిపోతున్నాడు. సోనియా లేఖను కూడా చదివే తెలివి రేవంత్‌రెడ్డికి లేదు. లెటర్‌ను కూడా చదవలేని రేవంత్‌రెడ్డికి దొంగ డిగ్రీ ఉందేమోనని అనుమానం వస్తోంది'అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తున్న పోలీసు అధికారులు వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులకు తాము అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు.

### ఆఫర్ లెటర్లతో గప్పాలు

'ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వని రేవంత్‌రెడ్డి.. ఆఫ ర్ లెటర్లు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నాడు. చరిత్ర ఉన్నంతకాలం తెలంగాణ రాష్ట్రం కోసం విద్యార్థులు చేసిన పోరాటాలు, అమరవీరుల బలిదానాలను ప్రజలు చెప్పుకుంటారు. నల్లగొండ జిల్లా కేసీఆర్ పాలనలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. విద్యార్థులు సహా అన్ని వర్గాలకు మోసపూరిత హామీలు ఇచ్చి రేవంత్ అధికారంలోకి వచ్చాడు. హామీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రోజుకో ఆరోపణ మాపై చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడు'అని కేటీఆర్ మండిపడ్డారు. సమావేశంలో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, పల్లా ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణకు రూ.205 కోట్లు

మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణ పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. దాదాపు రూ.205 కోట్ల నిధులు విడుదల చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి భూములిస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.కోటి 20లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించింది. అలాగే ప్లాట్లకు, ఇళ్లకు సైతం న్యాయమైన పరిహారం చెల్లించేందుకు ప్రతిపాదించడంతో భూ బాధితుల నుంచి సానుకూల స్పందన లభించింది. నెల రోజులుగా భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా జరుగుతుండడంతో ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసింది.

### వరంగల్ నగర అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి: ఎంపి కడియం కావ్య

మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణకు నిధులు విడుదల చేసి సిఎం రేవంత్‌రెడ్డి వరంగల్ ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చారని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ నగర అభివృద్ధికి దోహదపడే మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని ఆమె పేర్కొన్నారు. విమానాశ్రయ ఏర్పాటుకు సాంకేతిక అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల పరిమితిపై ఇప్పటికే కేంద్రం నుంచి అనుమతి పొందిన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం నిధులు విడుదల చేయడం ద్వారా తన నిబద్ధతను మరోసారి చాటుకుందని ఆమె పేర్కొన్నారు. ఎంతో గొప్ప చారిత్రక ప్రాధాన్యం కలిగిన వరంగల్ నగర అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి ఆమె తెలిపారు. వరంగల్ ప్రజలు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఆకాంక్షలకు ఈ నిర్ణయం ఒక ప్రత్యక్ష సాక్ష్యమని ఆమె పేర్కొన్నారు. కేంద్ర విమానయాన శాఖ రాష్ట్ర ప్రభుత్వ చొరవను దృష్టిలో ఉంచుకొని ఎయిర్‌పోర్టు నిర్మాణ విషయంలో తక్షణ చర్యలు చేపట్టాలని ఎంపి డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.

## హీరోయిన్ల ఫోన్లను హ్యాక్ చేయిస్తున్న సిఎం రేవంత్: ఎంఎల్ఏ పాడి కౌశిక్‌రెడ్డి



బిఆర్ఎస్ పార్టీ నేతల ఫోన్లను సిఎం రేవంత్‌రెడ్డి ట్యాపింగ్ చేస్తున్నారని ఆ పార్టీ ఎంఎల్ఏ పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. తాము ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నామని స్వయంగా సిఎం రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. కెసిఆర్, కెటిఆర్,హరీష్ రావు ఎప్పుడూ ఫోన్ ట్యాపింగ్ చేయలేదని, కానీ సిఎం రేవంత్ రెడ్డి మాత్రం ఢిల్లీలో చిట్ ఛాట్‌లో మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ సాధారణ విషయం అని చెప్పారని పేర్కొన్నారు. కాంగ్రెస్,బిజెపి నేతల ఫోన్లు కూడా ట్యాప్ అవుతున్నాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ, తమ పార్టీ అగ్రనేతలు కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడటం తప్ప.. ఒక్క పనికూడా చేయడం లేదని విమర్శించారు. ప్రైవేట్ హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లకు రేవంత్ రెడ్డి హ్యాక్ చేయిస్తున్నారని ఆరోపించారు. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చినవారి ఫోన్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ట్యాప్ చేసిందని అన్నారు. మై హెూం భుజాలో ఏ హీరోయిన్ దగ్గరకు వెళ్లారో కూడా మాకు తెలుసని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి చరిత్ర అంతా తనకు తెలుసు అని పేర్కొన్నారు. ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నందుకు రేవంత్ రెడ్డిపై ఇడి, సిబిఐ విచారణ చేయాలని కోరారు. బ్రోకర్లతో కలిసి సినీ ఇండస్ట్రీలో ఉన్న వారి ఫోన్లను రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ఫోన్ హ్యాక్ చేస్తున్నారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయలేదని తెలిపారు. తన సతీమణి ఫోన్ కూడా హ్యాక్ చేశారని ఆరోపించారు. ఫోన్లు ట్యాప్ చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి మంత్రులకు చెప్పారని అన్నారు. శుక్రవారం కేబినెట్ మీటింగ్ జరగాల్సి ఉందని.. కానీ తమ ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని చెప్పేందుకు మంత్రులంతా ఢిల్లీకి వెళ్లారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఢిల్లీలో పెద్ద పంచాయతీ జరుగుతుందని ఆరోపించారు. అందుకే కేబినెట్ సమావేశం రద్దు చేసుకుని ఢిల్లీలో పంచాయతీ నడుస్తుందని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ తేల్చేవరకు కేబినెట్ మీటింగ్‌కు రాము అని మంత్రులు చెప్పారంట అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆగ్రహంగా ఉన్నారని తెలిపారు. కేబినెట్ మీటింగ్ ఎందుకు రద్దు అయిందో సిఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.



## విస్తరణలో జాప్యం.. ఇబ్బందుల్లో వాహనదారులు

వార్త మిర్రర్ మల్యాల ప్రతినిధి (జూలై 25): మల్యాల ఎక్స్ రోడ్ నుంచి కాచారం వరకు సింగిల్ రోడ్డు ను డబుల్ రోడ్డుగా విస్తరించడానికి 2024 నవంబర్ లో పనులను ప్రారంభించారు. విస్తరణ పనుల్లో భాగంగా మల్యాల ఎక్స్ రోడ్ నుండి రామన్నపేట జడ్పీహెచ్ఎస్ స్కూల్ వరకు రోడ్డు కిరువైపులా తవ్వి కంకర నింపి వదిలేశారు. భారీ వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు ద్విచక్ర వాహనాలను రోడ్డు క్రిందకు దించడంతో అదుపుతప్పుతున్నాయని వాహనదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి త్వరగా పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## ఇంజనీరింగ్ కాలనీ లోని 40 ఫీట్ల రోడ్డు, పార్కు స్థలంలో గణేష్ మండప నిర్మాణ యత్నం

### కోర్టు పరిధిలో వివాదంలో ఉన్న పార్కు స్థలంలో గణేష్ మండప నిర్మాణాన్ని ఆపాలి

### జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన పరిసర కాలనీ సంక్షేమ సంఘం నాయకులు

ఎల్బీనగర్, 25 జులై : వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఇంజనీరింగ్ కాలనీలో ఉన్న 40 ఫీట్ల రోడ్డు, పార్క్ స్థలంలో కాలనీ వాసులు అక్రమంగా గణేష్ మండప నిర్మాణానికి యత్నిస్తున్నారని పరిసర ప్రాంతాల కాలనీలకు చెందిన కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, ప్రజలు జిహెచ్ఎంసి ఎల్బీనగర్ సర్కిల్ ఉప కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. గత కొంతకాలంగా కోర్టు వివాదం లో ఉన్న ఇట్టి పార్కు స్థలంతో పాటు 40 ఫీట్ల రోడ్డును ఆక్రమించి గణేష్ మండపాన్ని ఎలా నిర్మిస్తారని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఇట్టి నిర్మాణము పనులను నిలిపి వేసి కాలనీ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణ అందించే చక్కటి పార్కును నిర్మించాలని శక్తి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అజయ్ యాదవ్ జిహెచ్ఎంసి అధికారులను కోరారు. తమ కాలనీ పక్కన ఉన్న ఇంజనీర్స్ కాలనీ లో ఉన్న హుడా పార్కు కేసులో ఉందని, కోర్టు వివాదంలో ఉన్న 40 ఫీట్ల రోడ్డు ఉన్న స్థలంలో గణేష్ మండపాన్ని ఎలా నిర్మిస్తారని, వెంటనే అధికారులు ఇట్టి ప్రాంతాన్ని పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇట్టి స్థలంలో చక్కటి పార్కుని నిర్మాణం చేసి చుట్టుపక్కల కాలనీలలో నివాసం ఉంటున్న 10 వేల మంది ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా చక్కటి పార్కు నిర్మాణం చేయాలని శక్తి నగర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులుఅజయ్ యాదవ్ జిహెచ్ఎంసి అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు



## అంగన్వాడి కేంద్రాల్లో లబ్దిదారుల నమోదు పెంచాలి

### డిడబ్లుఓ కృష్ణవేణి

మిర్యాలగూడ ,జూలై25:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టులోని ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులను కొత్తగా నమోదు పెంచాలని నల్లగోండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి కోరారు. శుక్రవారం స్థానిక వాసవీ భవన్ లో మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు సమావేశంలో ఆమె మాట్లాడుతూఅంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారంను అందరూ సద్వినియోగం చేసుకొనేలా చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి నెల పిల్లల కచ్చితమైన బరువులను గుర్తించి, వారిలో ఎస్ఎఎం, ఎంఎఎం పిల్లలను గుర్తించి, వారి తల్లులకు పౌష్టికాహారం గురించి తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ప్రతి గ్రామంలో బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు జరగకుండా, అదేవిధంగా శిశు మరణాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. సీడీపీఓ మమత నెల వారి అంగన్వాడీ టీచర్స్ నిర్వహించవలసిన కార్యక్రమాల గురించి వివరించారు. డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ కి గల పోషన్ ట్రాకర్ యాప్ సాంకేతిక లోపాలు, సందేహాలపైన అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సూపర్వైజర్లు రాధిక, నాగమణి, లీలాకుమారి, పద్మ, వాణి, హేమాదేవి, మొహ్మద్ నజీమా బేగం, బ్లాక్ కో ఆర్డినేటర్ -కవిత,అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



## వానకాలంలోనూ కరెంట్ సమస్య రానివ్వం: కె ఎల్ ఆర్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 25 ... మహేశ్వరం నియోజకవర్గంలో వర్షాకాలంలోనూ విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.శుక్రవారం తుక్కుగూడ కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కేఎల్ఆర్ ను కలిసి కరెంట్, ట్రాన్స్ఫార్మర్ల సమస్యలను వివరించారు.వెంటనే స్పందించి స్థానిక విద్యుత్ అధికారులతో మాట్లాడి ఢిల్లీ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు కిచ్చెన్న.నియోజకవర్గంలో ఎక్కడా రైతులు, గృహ వినియోగదారులకు కరెంట్ సమస్య లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు.ఇప్పటికే గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తూ ఒక్కో ఇంటికి నెలకు కనీసం రూ. వెయ్యి ఆదా చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో చండూరు మండలంలో బిజెపి జెండా ఎగరాలి...

### భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పిట్టల శ్రీనివాస్...



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు, చండూరు మండల ఎన్నికల ప్రభారి పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా ఎగరవేయడానికి నాయకులు సిద్ధం కావాలని, అన్ని స్థానాలలో పోటీ చేసి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, ప్రజలు బిజెపి ని ప్రత్యామ్నాయంగా చూస్తున్నారని, గ్రామాలలో కేంద్రం నుండి వస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. అర్హులకు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రావడం లేదని, మహిళలకు, వృద్ధులకు కాంగ్రెస్ చేసిన మోసాలను తెలియజేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు పాల్వాయి సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, బొబ్బల మురళీ మనోహర్ రెడ్డి, కొండారెడ్డి వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, నకిరెకంటి లింగస్వామి గౌడ్, భూతరాజు శ్రీహరి, పిన్నింటి నరేందర్ రెడ్డి, కళ్ళెం సురేందర్ రెడ్డి, అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, మాదగోని నాగార్జున, మాదగోని వెంకన్న, వరికుప్పల గిరి, ఏనుగు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు పద్మనబోయిన శ్రీను, ఆవుల అశోక్, సోమ శంకర్, భూతరాజు స్వామి, దాసరి శంకర్, ఇరిగి శివ, బరిగల లింగస్వామి, జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, గుండెల యాదగిరి, మర్ల రమేష్, పోలె సురేష్, పల్లపు స్వామి, శిలువేరు శంకరయ్య, నలపరాజు సత్తయ్య, కొండమీది లవకుమార్, శ్రీపాల్ రెడ్డి, బండమీది వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటాం: ఎన్.రామచందర్‌రావు

### తెలంగాణ బిజెపి అధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన శ్రీరాములు అందెల



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 25 ...తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఎన్.రామచందర్ రావు తొలిసారి మహేశ్వరం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు శుక్రవారం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తో కలిసి తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించినటువంటి పత్రిక సమావేశంలో ఎన్.రామచందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పేరుతో ముస్లింలకు కేటాయిస్తున్న రిజర్వేషన్ ఎత్తివేస్తే బిజెపికి ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని అలాగే జడ్పీ చైర్ పర్సన్ ని కూడా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బిజెపి కిసాన్ మోర్చా ఏపీఎంసీ కన్వీనర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి నూతనంగా నిర్మించినటువంటి ఏ.ఆర్.ఆర్ రిసార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సుధాకర్ శర్మ, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఆర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీరకర్ణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్, డివిజన్ అధ్యక్షులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకురాలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ లకు రామ చందర్ రావు వెంటనే క్షమాపణ చెప్పాలి... బీసీ ఎస్ఎఫ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 25... ఉస్మానియా యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించన విలేకరుల సమావేశం లో 42% బీసీ రిజర్వేషన్ బిల్లు ను 9వ షెడ్యూల్ లో పెట్టలేము అని బీసీ లను వక్రీకరించినట్లు మాట్లాడిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు ఇల్లు ను బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముట్టడి ఇస్తాము అని బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ విలేకరుల సమావేశం లో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో బిల్లును పెట్టినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు ఆమోదం తెలిపాయి. అందులో బీజేపీ పార్టీ కూడా ఉంది అని వారు తెలిపారు. మొన్న ఢిల్లీ పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లు ను ఎట్టి పరిస్థితి లో 9 షెడ్యూల్ లో పెట్టలేము, న్యాయం నిపుణులు, న్యాయం పరంగా ఇబ్బందులు ఉంటాయి అని చెప్పడం బీసీ దోషి గా, బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులు తెలంగాణ లోని బీసీ లు అవమానిచడం అని వారు తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేసినప్పుడు రాని ఇబ్బందులు ఇప్పుడు అందుకు వస్తున్నాయి అని వారు తెలిపారు. తమిళనాడు రాష్ట్రము లోని రిజర్వేషన్ ను 9 షెడ్యూల్ లో పెట్టిన విషయం మర్చిపోయారా అని వారు వాపోయారు. ముస్లిం ను తొలిగిస్తే బీసీ రిజర్వేషన్ లు ఇస్తాము అనడం చాలా విడ్డురం అని వారు అన్నారు.గుజరాత్ ముఖ్య మంత్రి గా నరేంద్ర మోడీ గారు ఉన్నపుడు ముస్లిం లును బీసీ లో లెక్కలు చూపినప్పుడు ముస్లిం లు గుర్తుకు రాలేదా మీకు అని వారు తెలిపారు. తెలంగాణ లోని బీజేపీ యంపి లు పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదం తెలుపడం లో కేంద్రం పై ఒత్తిడి తీసుకురాకపోతే తెలంగాణ బీసీ లకు ద్రోహులు గా మిగిలిపోతారు అని వారు తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చడం శ్రీ రామ రక్ష అని వారు తెలిపారు.బీసీ రిజర్వేషన్ బిల్లు ను అమలు చేయకపోతే తెలంగాణ బీసీ ల ద్రోహి పార్టీ గా బీజేపీ పార్టీ ఉండిపోతుంది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో భూషణ్, శంకర్, అభి, మధు, సురేష్, అనిల్, లింగస్వామి, మధు, కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## రాజీవ్ గాంధీ విగ్రహానికి పట్టించుకోని నాయకులు



కల్వకుర్తి జులై 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- రాజీవ్ గాంధీ విగ్రహాని పట్టించుకోనీ కాంగ్రెస్ నాయకులు కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో గత ప్రభుత్వం చేపట్టిన రోడ్డు వెడల్పు పనులలో భాగంగా హైదరాబాద్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి వ్యవసాయ మార్కెట్ లో పెట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న కల్వకుర్తి నియోజకవర్గంలో మేము కాంగ్రెస్ పార్టీ నాయకులమని చెప్పుకునే నేతలు వ్యవసాయ మార్కెట్లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం కనిపించడం లేదా విగ్రహం పెట్టేటప్పుడు కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకుల హడావుడి అంతా ఇంత ఉండదు.ఇప్పుడు ఎంతోకాలంగా వ్యవసాయ మార్కెట్ లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్యానికి కన్నీరు పెట్టుకుంటుంది.మన ప్రాంత వాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టి పెరిగిన జిల్లాలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పునాదులు వేసిన వ్యక్తి మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహానికి ఇది ముమ్మాటికి ఘోర అవమానమే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి చేసుకుంటున్న నిమ్మకు నీరెత్తినట్టు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు వ్యవహరించడం కల్వకుర్తి పట్టణంలో చర్చనీయాంశమైంది. రాజీవ్ గాంధీ విగ్రహానికి నీడని ఇవ్వని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు నీడనిస్తుందా అని పుకారులు ప్రజలలో వినిపిస్తున్నాయి.

## అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది

### ఎం ఎల్ ఏ డాక్టర్ సంజయ్ కుమార్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 25 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో రేణుక ఎల్లమ్మ ఆలయం దగ్గర జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో రాయికల్, మహితాపూర్ కి చెందిన 80 మంది కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అంతకుముందు రేణుక ఎల్లమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు ఎమ్మెల్యే. గౌడన్న లకు రక్షణగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాటమయ్య కిట్ల పంపిణీ చేపట్టారు. గౌడన్న గాయపడితే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని పలు పరమార్శలలో సమస్యలు దృష్టికి వచ్చాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందని అన్నారు.రక్షణగా ప్రతి గీత కార్మికుడు కిట్లను తప్పనిసరిగా వాడుకోవాలి. రాయికల్ ఎక్సైజ్ సర్కిల్ ధర్మపురి నుండి జగిత్యాల కు మార్చడం జరిగింది. రాయికల్ పట్టణం అభివృద్ధికి 20 కోట్ల వరకు మంజూరు చేయటం జరిగింది. అనంతరం రాయికల్ పట్టణ పద్మశాలీ సంఘం లో రాయికల్ పట్టణ, మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 9లక్షల రూపాయల విలువగల చెక్కులను, షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 4 లక్షల రూపాయల విలువగల 4 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. రాయికల్ పట్టణంలో 12.50 లక్షలతో పటేల్ రోడ్ నుండి వీరాపూర్ రోడ్డు వరకు వాటర్ సప్లై పైప్ లైన్ పనులకు,20 లక్షలతో డివైడర్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి సునీత, సి ఐ సర్వేశ్వర్, పాక్స్ చైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి, రాజీ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, ఎనగందుల శ్రీనివాస్, విఠల్, కోల శ్రీనివాస్, రవీందర్ రావు, గంగారెడ్డి, పడిగేల రవీందర్ రెడ్డి, నారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్, అనుపురం శ్రీనివాస్ గౌడ్, రాజేశంగౌడ్, అధికారులు, గౌడ సంఘం నాయకులు పట్టణ నాయకులు, పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు పిల్లలకు విజ్ఞాన వీచిక కావాలి

## విద్యా వికాస వేదిక కన్వీనర్ ప్రభాకర్



మిర్యాలగూడ , జూలై 25:- (వార్త మిర్రర్ ) పొద్దున్నే పిల్లల్ని పుస్తకాల సంచిని లంచ్ బాక్స్ లతో మేకల్ని కబేళాలకు తీసు కెళు తున్నట్లు బడిలోకి లాక్కెల్లడం,పిల్లలు బడికెళ్ళనని మొరాయించ కూడదంటే బడి బడిలో టీచర్ ఆనందాన్ని పంచే విజ్ఞాన వీచికలా మారాలని విద్యా వేత్త కవి రచయిత, తెలంగాణ విద్యా వికాస వేదిక కన్వీనర్ మరో గ్రంథాలయ ఉద్యమ ప్రచారకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. దామరచర్ల ఉన్నత పాఠశాలలో జరిగిన మండల ఉపాధ్యాయుల శిక్షణ శిబిరంలో మాట్లాడుతూ తరగతి గదులు నిస్తేజంగా నిర్లిప్తంగా నిస్సహాయకులుగా టీచర్ మారడం వల్లే విద్యార్థులు సెల్లులకు దగ్గరై పుస్తకాలకు దూరమై చదువు పట్ల ఆసక్తిని కోలోతున్నారన్నారు. పిల్లల్లో పుస్తక పఠనం పట్లశక్తిని పెంచడం కోసం ఇప్పుడు నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీఈఆర్టీ ద్వారా అందిస్తున్న కథల పుస్తకాలు ఎంతో దోహదపడతాయన్నారు. బడిలో ఓ తరగతి గదిని రీడింగ్ రూమ్ గా మార్చడం, రీడింగ్ కార్నర్ లో పిల్లలకు పుస్తకాలను అందుబాటులో ఉంచడం ద్వారా రోజూ ప్రార్థనలో ప్రతి పాఠం చెప్పే సందర్భంలో ఓ కథ చెప్పడం చిన్నగేయం పాడటంతో పిల్లల్లో పుస్తకం పట్ల కథలు చదవడం పట్ల ఆసక్తిని పెంచవచ్చని పేర్కొన్నారు. అట్లా పిల్లల్ని సెల్ ఫోన్ నుంచి దూరం చేసి పుస్తకాలకు దగ్గర చేయవలసిన తరగతి గది అనంతరం ఇంట్లోకి వెళ్లిన పిల్లలు తల్లిదండ్రులు సెల్లులతో కాలక్షేపం చేయడం వల్లే విద్యార్థుల జీవితాలు అంధకారంగా మారుతూ హింసాత్మక ప్రవృత్తులకు లోనవుతున్నారని పేర్కొన్నారు. పాఠశాలలో బీజం పడవలసి ఉంది ప్రతి తరగతి గదిలో ప్రతి టీచర్ బడికి వచ్చాక ఆ సమయం పిల్లలకేనని తాము సెల్ ఫోన్లు ఇతర వ్యాపకాలకు లోను కాకుండా నిరంతరం తరగతి గదిలో దేశ భవిష్యత్తును రూపొందించే ఒక సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్న కార్యక్రమంగా ప్రతి టీచర్ ప్రతిరోజు క్లాసులోఓ క్రియాశీలకంగా సృజనాత్మకంగా కథ చెబుతూ చెప్పిస్తూ పాట రాస్తూ పాడిస్తూ వీలైతే అవసరమైనప్పుడు కుర్చీలను వదిలి విద్యార్థుల మధ్య నృత్యం చేస్తూ విద్యార్థినికి నిరంతరం వెలుగుల పంచే వెన్నెలగా టీచర్ చదువు పట్ల అనురక్తిని పెంచాలన్నారు. పిల్లల్లో సానుకూలమైన మార్పుల కోసం అనుకూల మానవీయ విలువలను పెంపొందించే కథలను చెబుతూ చదివించడం ద్వారా ఇతర పాఠ్యాంశాలలో ప్రశ్నించడం ద్వారా తరగతి గదిని విసుగును కలిగించే నిరాశక్తి కేంద్రంగా మార్చకుండా వెలుగులు పంచే ఆనంద నిలయంగా మార్చాలన్నారు. విద్యార్థులలో చదవడం రాయడం పట్ల పుస్తక పఠనం మానవీయ సామాజిక విలువలు పెంచడానికి ప్రతిరోజు రీడింగ్ రూములలో తమకు నచ్చిన భాషలో పుస్తకాలను చదివే స్వేచ్ఛనివ్వడం స్పందించనీయడం చేయాల న్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బాలాజీ నాయక్ స్వచ్ఛందంగా పదవి విరమణ అనంతరం విద్యారంగా ప్రమాణాల పెంపుదల కోసం టీచర్లకు సృజనాత్మకంగా వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడానికి కృషి చేస్తున్న ప్రభాకర్ ని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బండ వెంకటరెడ్డి, కేతావత్ సైదా నాయక్, ఏం బాలు అభినందించారు.

# విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నాం



మిర్యాలగూడ, జూలై 25:- (వార్త మిర్రర్) విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించి అధికారులపై చర్యలు తీసుకున్నామని జరిమానా విధించామని కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రసల్ ఫోరం- 1చైర్మన్ రామాంజనాయక్ తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ టీజీసిపిసిఎల్ డివిజన్ కార్యాలయ ఆవరణలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ ఫోరంకు వినియోగదారులు నేరుగా ఫిర్యాదు సంబంధిత విద్యుత్ అధికారికి తెలియజేస్తామని, ఫిర్యాదు పరిష్కరించకుండా ఉంటే రెండో అధికారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని 20 రోజుల్లో చేయకుంటే నోటీసు ఇచ్చిన 7 రోజుల తర్వాత వినియోగదారుడికి జరిగిన నష్టాన్ని ఎస్ఓటి ప్రమాణాలతో జరిమానగా విధించి వినియోగదారుడికి న్యాయం చేస్తామని తెలిపారు. దీర్ఘ కాలిక పెండింగ్ సమస్యల పరిష్కారంకై ఫోరం పని చేస్తున్నదని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు నష్టపోవద్దనే ఫోరం పని చేస్తున్నదని ఆయన స్పష్టం చేశారు. ఏమైనా ఫిర్యాదులుంటే ఆన్ లైన్ లో ఫిర్యాదు చేసుకోవాలని వినియోగదారుల తరపున ఫోరం సభ్యులు, న్యాయవాది వెంకట్ అన్నారు. ప్రజలు చైతన్య వంతులు కావాలని అందుకే ఫోరం పని చేస్తున్నదని ఆయన అన్నారు. దీర్ఘకాలిక సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ ఎం.శ్రీనీవాసచారి అన్నారు. ముమ్మందు మెరుగైన సేవలు అందింస్థామని ఆయన అన్నారు.

### ఫోరంను వినియోగించుకున్న కరెంట్ వినియోగదారులు

విద్యుత్ వినియోగదారుల దీర్షకాలిక సమస్యలపై మిర్యాలగూడ విద్యుత్తు డివిజన్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక కోర్టు సిజిఎం, మెంబర్ ఫైనాన్స్ సిజిఆర్ఎఫ్ - ఒన్ ఎస్.రామాంజనాయక్, వెంకట్ ఎన్కెకె ఇండిపెండెంట్ మెంబర్ కన్జ్యూమర్ గ్రీవెన్స్ రెడ్రేసల్ ఫోరం-ఒన్ అధ్యక్షతన నిర్వహించారు. విద్యుత్ కోర్టు ఉద్దేశం దీర్ఘకాలిక సమస్యలపై విద్యుత్ వినియోగదారులు వారికి విద్యుత్ సమస్యలు ఏవైతే ఉన్నాయో ఈ కోర్టు ద్వారా తెలపడం వలన పరిష్కరిస్తున్నామని అదేవిధంగా సమస్యలు ప్రతి సబ్ డివిజన్ కు ఒక సిఎస్సి కార్యాలయం ఉంటుందన్నారు. ఎటువంటి విద్యుత్తు సమస్యలు ఫిర్యాదులు చేయవచ్చని ఫోరమ్ కు మెయిల్ ద్వారా తెలియచేస్తే పరిష్కరిస్తామన్నారు. రైతులు కరెంటు వినియోగదారులు భారీ ఎత్తున వచ్చి దరఖాస్తులు చేసుకోవడం వలన పరిష్కార మార్గం చూపుతారన్నరు. రైస్ మిల్లర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ఫోరంకు సమర్పించారు. మిర్యాలగూడ మండలంలోని పలు రైస్ మిల్లులకు విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని ట్రిప్ అవుతున్నాదని అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రేపాల మధుసూదన్, మిర్యాలగూడ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణ చౌదరి, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఏడిఈ లు తిరుపతయ్య కోడిరెక్క రవికుమార్, అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఏఓ తోట వెంకటేశ్వర్లు, ఏఈలు రవీందర్ రెడ్డి, బాలు, శ్రీనివాస్, అమర్ సింగ్, శరత్ కుమార్, మణిదీప్, మహేష్, నాగరాజ్, హబీబ్, పాండురంగ తోట వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, ఉపేందర్, శ్రీనివాస్, షఫీ. సబ్ ఇంజనీర్ నవీన్ రెడ్డి, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాస్ ఉన్నారు

# ఓయూ లో "గ్లోబల్ ఫ్యూచర్స్: కంట్రీ-వైజ్ స్టడీ అండ్ కెరీర్ గైడ్" పై విదేశాలలో ఉచిత అర్ధ-రోజుల అధ్యయనం




సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జూలై 25.. హెచ్‌సిడిసి డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయా చరణ్, హెచ్‌సిడిసి కోఆర్డినేటర్ డాక్టర్ పి. మురరాధర్ రెడ్డి ప్రారంభించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం యొక్క వివిధ క్యాంపస్, కాంపిట్యూంట్, అనుబంధ కళాశాలల నుండి అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఈ సెషన్‌లో పాల్గొన్నారు.ఈ అవగాహన కార్యక్రమం యొక్క ప్రాథమిక లక్ష్యం ఓయూ విద్యార్థులకు అంతర్జాతీయ అధ్యయనం, పని అవకాశాలను ప్రోత్సహించడం, గ్లోబల్ కెరీర్ సంసిద్ధతపై దృష్టి సారించి, అంతర్జాతీయ విద్య, వృత్తిపరమైన పరిసరాలలో విజయవంతం కావడానికి అవసరమైన జ్ఞానం, వనరులతో విద్యార్థులను సన్నద్ధం చేయడమే హెచ్‌సిడిసి లక్ష్యం.ప్రొఫెసర్ జి. విజయా చరణ్ పాల్గొనేవారిని మరియు వనరుల వ్యక్తి మిస్టర్ జి.వెంకటేశ్వర, హెచ్ సి డి సి యొక్క మూడు ప్రధాన విషయాలను వరుసలను వివరించారు. ముఖ్యంగా 1. విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి,2. ఉద్యోగ అవకాశాలను సులభతరం చేయడం.3 విదేశాలలో చదువుకోవడానికి మద్దతు ఇవ్వడం.విదేశాలలో ఉన్నత విద్యను కొనసాగించాలని కోరుకునే విద్యార్థులకు ఈ చొరవ ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటుందని మరియు సమాచార నిర్ణయాలు తీసుకోవడానికి నిర్మాణాత్మక మార్గదర్శకత్వం కోసం చూస్తున్నారని ఆమె పేర్కొంది. అతని చిరునామాలో డాక్టర్ పిమురరాధర్ రెడ్డి అకాడెమిక్ సుసంపన్నం, సాంస్కృతిక బహిర్గతం, వ్యక్తిగత అభివృద్ధి మరియు మెరుగైన కెరీర్ అవకాశాలతో సహా విదేశాలలో చదువుకోవడం వల్ల కలిగే బహుళ ప్రయోజనాలను హైలైట్ చేశారు. అంతర్జాతీయ విద్య విద్యార్థులకు గ్లోబల్ జాబ్ మార్కెట్లో పోటీ ప్రయోజనాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ సెషన్ లో యూఎస్ఏ, యూకే, కెనడా, జర్మని, ఆస్ట్రేలియాతో సహా ఏడు అగ్ర అధ్యయన గమ్యస్థానాలలో ఉన్నత విద్యపై మార్గదర్శకత్వాన్ని కలిగి ఉంది. ముఖ్య అంశాలు ట్యూషన్ ఫీజులు, పార్ట్‌టైమ్ వర్క్ ఆప్షన్స్, పోస్ట్-స్టడీ వీసా అవకాశాలు మరియు శాశ్వత రెసిడెన్సీకి మార్గాలు.ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చెయ్యాలి

### కలెక్టర్ కార్యాలయంలో

### వినతి పత్రం అందజేసిన సమాచార చట్టం రక్షణ సమితి సభ్యులు


దేవరకొండ జూలై 25 వార్త మిర్రర్ :సమాచార హక్కు చట్టం-2005 మానిటరింగ్ కమిటీ సభ్యులను ఏర్పాటు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కు సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో సమాచార హక్కు చట్టం మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని అదేవిధంగా వారికి కమిటీ పట్ల దరఖాస్తు చేసుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని వారు కోరారు. అంతేకాకుండా నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాలలో ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని , ప్రభుత్వ కార్యాలయాలు అధికారులు బాధ్యతలు చేపట్టినప్పుడు వారి పేర్లను నమోదు చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. గ్రామస్థాయి సెక్రెటరీ నుండి రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించి బాధ్యతాయుతంగా సమాచారం కోరితే సమాచారం ఇవ్వవలసిందిగా చట్ట ప్రకారం కోరిన వారికి తప్పక సమాచారం ఇచ్చే విధంగా అధికారులకు అవగాహన కల్పించాలని వారు కోరారు. వారితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి లు ఉన్నారు.



## మహమ్మద్ ఫిరోజ్ ఖురేషి కి

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

### అంతిమయాత్రలో పాల్గొన్న -మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన యువ వ్యాపారవేత్త, ఫిరోజ్ ఫెర్టిలైజర్స్ యజమాని మహమ్మ ద్ ఫిరోజ్ ఖురేషి గుండెపోటుతో మరణించగా నారాయణపూర్ లో వారి నివాసానికి వెళ్లి గౌస్ మొద్దీన్ వారి కుమారులను, కుటుంబ సభ్యులను ఓదార్చి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, రాచకొండ రవీంద్ర చారి, కొండ గిరి గౌడ్, తెలంగాణ బిక్షం, రాసాల వెంకటేష్ సాగర్, చౌటుప్పల్ లో మహమ్మద్ ఫిరోజ్ ఖురేషి అంతిమయాత్రలో పాల్గొన్న సంస్థాన్ నారాయణపురం మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి గౌస్ మొద్దీన్ నీ పరామర్శించి ఆ ధైర్య పడవద్దు అండగా ఉంటామన్నారు, యువ వ్యాపారవేత్త మహమ్మద్ ఫిరోజ్ ఖురేషి మరణించడం బాధాకరమన్నారు, అంతిమయాత్రలో పాల్గొన్న వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, రాచకొండ రాచప్ప సమితి అధ్యక్ష కార్యదర్శులు బద్దుల కృష్ణకుమార్, సూరపల్లి వెంకటేష్, మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్, అబ్దుల్ బారి, హైమద్ షరీఫ్, సురపల్లి జవహర్, సూరపల్లి రాజారాం, జక్కడి మధుసూదన్ రెడ్డి, సురపల్లి నవీన్, మతాలకతీతంగా అంతిమయాత్రలో పాల్గొన్నారు



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 25జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం తేదీ: 25.07.2025, శ్రావణ మాసం, శుక్ల పక్షం, మొదటి శుక్రవారం పాడ్యమి పర్వ దినం పురస్కరించుకొని, అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, మరొక్క మాతను ఎంపిక చేసిన వారికి చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ శ్రావణ మాసంలో వచ్చె ఐదు శుక్రవారంలు, ప్రతి శుక్రవారం ఒక చీర బహుకరించడం జరుగుతుంది. యిట్టి చీరలను బహుకరించిన వారు వద్లగట్ట గోపి - స్వాతి దంపతులు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వద్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, అర్చకుల, చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, సంధ్య, జయ శ్రీ, అన్నపూర్ణ, తార, సుజాత, రమాదేవి, పుష్ప లత, లక్ష్మి, దితదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పాఠశాలలో గ్రంథాలయ పీరియడ్ను నిర్వహించాలి

మిర్యాలగూడ జూలై 25:- (వార్త మిర్రర్)మిర్యాలగూడ మండలం యాదగారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆలగడప, ఉట్లపల్లి, యాదగారుపల్లి కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు శుక్రవారం కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రంధాలయం నిర్వహణ ఆవశ్యకతను ఉపాధ్యాయులకు తెలిపారు. గ్రంథాలయం ద్వారా పఠన శక్తి పెరుగుతుందని విద్యార్థులు ఇష్టపూర్వకంగా కథల పుస్తకాలు చదువుతారని కావున ప్రతి పాఠశాలలో గ్రంథాలయ పీరియడ్ను నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాలు అందించారు. కావున వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఊట్లపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్, ఆలగడప కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## అంగన్వాడీ కేంద్రాలకు

## పప్పు కుక్కర్, వంట గ్యాస్ పొయ్యిలు ఇవ్వాలి

మిర్యాలగూడ , జూలై 25:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు పప్పు కుక్కర్లు, వంట గ్యాస్ పొయ్యిలు ఇవ్వాలని కోరుతూ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమతలకు వినతిపత్రం సమర్పించారు. అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, జిల్లా కమిటి సభ్యులు ఇంద్రపల్లి సైదమ్మ, నాయకులు సిహెచ్ రామాంజమ్మ, రఫీదా బేగం, సంధ్య, స్వరాజ్యం, రజితలు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక

## పూజలు నిర్వహించిన ఎన్ రామచందర్ రావు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 25 ... మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్ పేట్ గ్రామంలో అతి ప్రాచీన దేవాలయం అయినటువంటి స్వయంభు శ్రీ పద్మావతి అలవేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు కి వేద ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు బ్రాహ్మణ సంఘం నాయకులు చక్రవర్తుల జగన్మోహన చార్యులు, మంగ రాఘవరావు, మదన్మోహన చార్యులు, ప్రమోద్, భువన చందర్ తదితరులు పాల్గొన్నారు.



## కూతురి వివాహ వేడుకకు హాజరుకావాలని రామచంద్రరావు కు వివాహపత్రికను అందజేసిన గీతా దయాకర్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 25... ఈనెల 30న జరగనున్న తన కూతురు ముత్యాల మౌనిక రావు వివాహానికి హాజరు కావాలని కోరుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, కంటెస్టెంట్ కార్పొరేటర్ గీతా దయాకర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్రావు కు తార్నాక లోని ఆయన నివాసంలో వెడ్డింగ్ కార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా కప్పి సత్కరించారు.



## నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవంలో పాల్గొన్న మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 25 ... మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లో గల ప్రజాభవన్ లో జరిగిన మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధాల బాలప్ప మనుమరాళ్ళ నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లొ మాజీ ఎంపీటీసీ సిద్ధాల అండాల్, జిల్లెల నరేందర్ రెడ్డి, కొత్తకాపు విష్ణువర్ధన్ రెడ్డి, చంద్ర కాంత్, సిద్ధాల బీరప్ప, పెద్దబావి మౌనిక రెడ్డి, సిద్ధాల కృష్ణ, సిద్ధాల శ్రీను, పోరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు.

## శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయ లో శ్రావణమాస ప్రత్యేక పూజలు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయ లో శ్రావణమాస పూజ కార్యక్రమం దేవస్థాన కమిటీ అధ్యక్షుడు నాగిళ్ళ రామచంద్రం ఆధ్వర్యంలో శ్రావణ మాస ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తదంతరం అధ్యక్షుడు నాగిళ్ల రామచంద్ర మాట్లాడుతూ నెల రోజులపాటు శ్రావణమాస పూజలు శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ సంతోష్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతలతో అభిషేకం చేసి అనంతరం సహస్రనామ పుష్పాలతో పూజా కార్యక్రమం తీర్థ ప్రసాదరణ వివిధ కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్,చింతల ప్రభాకర్ రెడ్డి,ఉప్మాగుల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి ఎలక రాజు నాగరాజు, బత్తుల శ్రీశైలం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి,నల్ల గణేష్, అన్నెబోయిన నిగోవిందరాజు గోవిందరాజు, కాసుల వెంకటేశం గారు, మంచి కంటి భాస్కర్గుప్త , బత్తుల విప్లవ గౌడ్, తోర్పునూరి మల్లేష్ గౌడ్ నక్కెరగంటి శ్రీశైలం, చెవగోనిమహేష్ గౌడ్, ఉదరి యాదయ్య, జక్కర్తి శేఖర్, గంగిరెడ్డి నాగలక్ష్మి, ఉదరి మారయ్య, బొడిగ బాలకృష్ణ గౌడ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సామూహిక కుంకుమార్చన కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 25చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం రోజున గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో ట్రినిటీ విద్యాలయాల సౌజన్యంతో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ పర్యవేక్షణలో శ్రీ భవాని అమ్మవారి కి మహిళ భక్తులచే సామూహిక కుంకుమార్చన,శ్రావణమాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి దేవస్థానముకు విచ్చేసే భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు పెద్ది సుధాకర్ శర్మ అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.పట్టువస్త్రాలతో, పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ శ్రీ భవాని అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని అందులో భాగంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమ అర్చన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం ఆనందదాయకమని అని అన్నారు. ఈ పూజ ద్వారా వారి కుటుంబాలలో సుఖ సంతోషాలు తో అభివృద్ధి చెందాలని అన్నారు. శ్రావణమాసము 3వ శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో వరలక్ష్మి వ్రత కార్యక్రమం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని భక్తులు సమయపాలన పాటించి అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులు కాగలరని కోరుతున్నాము.. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్య ,డాక్టర్ ఉజ్జిని మంజుల, ప్రధాన కార్యదర్శి, ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కే వి బి కృష్ణరావు, ఉపాధ్యక్షులు బోబ్బిళ్ళ సంధ్య, కోశాధికారి పోలోజు శ్రీలత, దేవాలయ ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, మహిళా భక్తులు చింతల విజయ లక్ష్మి, బత్తుల లత, సంద గళ్ళ విజయ, మునుకుంట్ల పద్మ, ఉప్పల కుసుమ, కొసనం అనురాధ, బొడ్డు నిర్మల తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం

శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో, ట్రినిటీ విద్యాలయాల సౌజన్యంతో, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ పర్యవేక్షణలో శ్రీ భవాని అమ్మవారి కి మహిళ భక్తులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి దేవస్థానముకు విచ్చేసే భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు పెద్ది సుధాకర్ శర్మ అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పట్టువస్త్రాలతో, పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ.. శ్రీ భవాని అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని అందులో భాగంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమ అర్చన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం ఆనందదాయకమని స్పష్టం చేశారు. ఈ పూజ ద్వారా వారి కుటుంబాలలో సుఖ సంతోషాలు కలగడంతో పాటు చౌటుప్పల్ మున్సిపాలిటీ సైతం అభివృద్ధి బాటలో పయనిస్తుందని దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రావణమాసము 3వ శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో వరలక్ష్మి వ్రత కార్యక్రమం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు సమయపాలన పాటించి అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులు కావలసిందిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్య , డాక్టర్ ఉజ్జిని మంజుల, ప్రధాన కార్యదర్శి, ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కే వి బి కృష్ణరావు, ఉపాధ్యక్షులు బోబ్బిళ్ళ సంధ్య, కోశాధికారి పోలోజు శ్రీలత, దేవాలయ ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి



నరసింహ, మహిళా భక్తులు చింతల విజయ లక్ష్మి, బత్తుల లత, సంద గళ్ళ విజయ, మునుకుంట్ల పద్మ, ఉప్పల కుసుమ, కొసనం అనురాధ, బొడ్డు నిర్మల ముటుకుల్లోజు నీరజ, దాడి పద్మ, కొంపల్లి లక్ష్మి, వనం మమత, సువర్ణ, అనూష, యామిని, పారిజాత, నిమ్మల అండాలు, గర్దాసు లక్ష్మి, బొబ్బిళ్ళ సుజాత, అయ్యాడపు రజిత, బొడ్డు నిర్మల ,ఉప్పల దీపిక, కాసాని ఐలమ్మ, పార్షి నికిత, పార్శి శైలజ, బొబ్బిళ్ళ యశోద, వర్కాల స్వప్న, పబ్బు మౌనిక, సురోజు శోభారాణి, గట్టు సక్కు భాయ్, పోలోజు జయశ్రీ, పోలోజువాణి, దాచేపల్లి లక్ష్మి, బద్ధం స్వప్న, కటకం సునీత, ముటుకులోజు విజయ, తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు. ఇట్లు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షులు. బొబ్బిళ్ళ మురళి

## చౌటుప్పల్ మండలంలో కాషాయ జండా ఎగరడం ఖాయం.. స్థానిక సంస్థల్లో ప్రతి ఒక్క కార్యకర్త పోటీ చేసి విజయం సాధించాలి

### నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 25: భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండలం స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నేలపట్ల గ్రామంల మండల అధ్యక్షులు శ్రీ కైరంకొండ అశోక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్ రెడ్డి స్థానిక సంస్థల్లో ప్రతి ఒక్క కార్యకర్త పోటీ చేసి విజయం సాధించాలని సందేశం ఇస్తూ ఈసారి చౌటుప్పల్ మండలంలో కాషాయ జండా ఎగరడం ఖాయమని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలోజు శ్రీధర్ బాబు, దూడల బిక్షం గౌడ్, కడారి కల్పన,గుజ్జుల సురేందర్ రెడ్డి,రమణగోని శంకర్, ఉడుగు యాదయ్య గౌడ్ బత్తుల జంగయ్య గౌడ్ ముత్యాల భూపాల్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, చినుకుని మల్లేశం యాదవ్, శాగ చంద్రశేఖర్ రెడ్డి,రాధారపు సత్తయ్య,చౌట సంపత్,పబ్బు వంశీ, లగోని పాండు, బుటి శ్రీను కయితి రమేష్ గౌడ్, బాతరాజు సత్యం, దుర్గ కృష్ణ,యాస అశోక్ రెడ్డి, పబ్బతి శేఖర్ గౌడ్,దిండు భాస్కర్ గౌడ్, కట్ట కృష్ణ,ఉబ్బు బుచ్చయ్య, పొట్టబతిని బాలరత్నం,అల్మాసిపేట గౌతం,తంగెళ్ల వెంకటేశం పబ్బు కుమార్ చిన్నం బాలరాజు అచ్చిరెడ్డి,బుచ్చిరెడ్డి, శ్రీశైలం, కంకల శ్రీశైలం,పడుసగోని శ్రీశైలం, మందుల బీరప్ప,వెంకటేశం రమేష్,ఆకారపు శివ మనం, సత్యనారాయణ, ప్రశాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..

## విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ముఖ్యంగా రైతులు తన వ్యవసాయ భూములోకి వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు, చిన్నపిల్లలు విద్యార్థిని, విద్యార్థులు తడిగా ఉన్నా కరెంటు స్తంభాలకు దూరంగా నడవాలని, పాత గోడల కు సమ దూరం పాటించాలని తెలిపారు, టు వీలర్ నడిపే యువత వర్షాల ప్రభావం వల్ల స్పీడు తగ్గించి క్షేమంగా ఇంటికి చేరాలని తెలిపారు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## కేశెట్టి దశరథను పరామర్శించిన... మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేశెట్టి దశరథ తల్లి ఇటీవలే అనారోగ్యంతో మరణించగా నారాయణపురం లో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి చనిపోతే బాధ ఏంటో నాకు తెలుసని అన్నారు ఆధైర్య పడవద్దు కుటుంబం కోసం ధైర్యంగా ఉండాలని తెలిపారు, వీరితో పాటు రాచకొండ రవీంద్ర చారి, కొండ గిరి గౌడ్, తెలంగాణ బిక్షం, రసాల వెంకటేష్ సాగర్, గ్రామం బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బెంగళూరు, విజయవాడ టికెట్ ధరలను భారీగా తగ్గించిన టీజీఎస్ఆర్టీసీ

హైదరాబాద్ నుంచి బెంగళూరు, విజయవాడ మార్గాలలో నడుస్తున్న టీజీఎస్ఆర్టీసీ బస్సుల టికెట్ ధరలను సంస్థ భారీగా తగ్గించింది. ఛార్జీలపై 16 నుంచి 30 శాతం వరకు రాయితీలు ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది. విజయవాడకు గరుడ ప్లస్ బస్సు టికెట్ ధర రూ. 635 నుంచి రూ. 444కు, గరుడ క్లాస్ ధర రూ. 592 నుంచి రూ. 438కు, రాజధాని రూ. 533 నుంచి రూ. 448, లగ్జరీ సూపర్ క్లాస్ ధర రూ. 815 నుంచి రూ. 685కు తగ్గించింది. అలాగే బెంగళూరు మార్గంలో సూపర్‌లగ్జరీ బస్సు టికెట్ ధర రూ. 946 నుంచి రూ. 757కు, లహరి ఏసీ స్లీపర్ బస్సులో బెర్త్ రూ. 1569 నుంచి రూ. 1177కు, లహరి ఏసీ స్లీపర్ బెర్త్ కమ్ సీటర్ ధర రూ. 1203 నుంచి రూ. 903కు, బెర్త్ రూ. 1569 నుంచి రూ. 1177కు తగ్గించింది. ఈ రాయితీలు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బుకింగ్‌లకు వర్తిస్తాయని ఆర్టీసీ ప్రకటించింది. దీంతో టీజీఎస్ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కన్సల్టెన్సీలకు గుడ్ బై.. ఇక మా వ్యూహాలు మావే: సజ్జల కీలక ప్రకటన

**ఎన్నికల వ్యూహాల కోసం ఇకపై బయటి ఏజెన్సీలపై ఆధారపడం**

**గతంలో పాలనపై దృష్టి పెట్టడంతో సంస్థాగత నిర్మాణంపై పెట్టలేకపోయాం**

**రాజకీయ ఎత్తుగడలు, పైఎత్తుల విషయంలో మేం బలహీనమే**

**వైఎస్సార్సీపీలో జగన్ మోహన్ రెడ్డి ఒక్కరే నాయకుడు, మిగతావారంతా కార్యకర్తలే**

**విజయసాయి రెడ్డి వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించిన సజ్జల**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తమ కార్యాచరణలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. ఎన్నికల సమయంలో బయటి ఏజెన్సీలు, రాజకీయ వ్యూహకర్తలపై ఆధారపడటం సరైన పద్ధతి కాదని, భవిష్యత్తులో అలాంటి వాటికి తావుండదని ఆయన స్పష్టం చేశారు. ఇకపై పార్టీని క్షేత్రస్థాయి నుంచి సొంతంగా నిర్మించుకోవడంపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తామని తెలిపారు. సజ్జల మాట్లాడుతూ, “గతంలో ఎన్నికల సమయంలో టాస్క్ ఫోర్స్ లాగా బయటి సంస్థలపై ఆధారపడటం జరిగింది. అయితే ఇకపై వాటి అవసరం లేదు. మాకు ఇప్పుడు కావాల్సినంత సమయం ఉంది. గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్టంగా నిర్మించుకుంటున్నాం. టెక్నాలజీని వాడుకుని, పార్టీ అధినేత సందేశాన్ని నేరుగా కార్యకర్తకు చేరవేసేలా కమ్యూనికేషన్ వ్యవస్థను రూపొందిస్తున్నాం,” అని వివరించారు. ఏడాదిలోగా పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తిస్థాయిలో రూపుదిద్దుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో పాలనపైనే అధినేత జగన్ మోహన్ రెడ్డి ఎక్కువగా దృష్టి పెట్టడం వల్ల సంస్థాగత నిర్మాణంపై అనుకున్నంతగా దృష్టి పెట్టలేకపోయామని సజ్జల అంగీకరించారు. ఈ కారణంగానే ఎన్నికల సమయంలో బయటి సంస్థల అవసరం ఏర్పడిందని పరోక్షంగా తెలిపారు. ఇదే క్రమంలో విజయసాయిరెడ్డి వ్యాఖ్యలపై స్పందిస్తూ, పార్టీ నుంచి వెళ్లిపోయిన వారు ఎవరినో సంతృప్తి పరచడానికే మాట్లాడుతుంటారని అన్నారు. వైసీపీలో జగన్ మోహన్ రెడ్డి ఒక్కరే నాయకుడని, తామంతా ఆయనకు మద్దతుగా పనిచేసే సైనికులం మాత్రమేనని స్పష్టం చేశారు. పార్టీలో ఎలాంటి కోటరీలు లేవని, ఆ ఆరోపణలను ఆయన ఖండించారు.

## మిథున్ రెడ్డికి ఇంటి భోజనం, అటెండర్ సౌకర్యంపై ఏసీబీ కోర్టులో జైళ్ల శాఖ పిటిషన్

### ఇంటి భోజనం అనుమతించలేమని జైళ్ల శాఖ పిటిషన్

వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి జైలులో ఇంటి భోజనం అనుమతించలేమని, అటెండర్ సౌకర్యం కల్పించలేమని జైళ్ల శాఖ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. మద్యం కుంభకోణం కేసులో మిథున్ రెడ్డి అరెస్టైన విషయం తెలిసిందే. జైలులో ప్రత్యేక వసతులు కల్పించాలని కోరుతూ మిథున్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. జైలులో ప్రత్యేక వసతుల కల్పనకు కోర్టు అనుమతినిచ్చింది. వెస్ట్రన్ కమోడ్‌తో కూడిన ప్రత్యేక గదిని ఏర్పాటు చేయడంతో పాటు ఒక సహాయకుడు, అవసరమైన మందులు, మంచం, దుప్పటి, దిండు, వాటర్ బాటిల్స్, కూలర్, పేపర్, పెన్ను, టేబుల్, ప్రొవిజన్ ఉంటే టీవీని అనుమతించాలని కోర్టు పేర్కొంది. అయితే, జైలులో ఆయనకు ఇంటి భోజనం అనుమతించలేమని ఏసీబీ కోర్టులో జైళ్ల శాఖ పిటిషన్ దాఖలు చేసింది. అటెండర్ సౌకర్యం కల్పించలేమని పేర్కొంది. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని మిథున్ రెడ్డిని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

